EENADU, VISAKHAPATNAM TUESDAY 14TH MARCH, 2006

# ఆహ్లాదంగా కూచిపూడి ప్రదర్శన



హావ భావాల అభినయంతో ఆకట్టుకున్న నీలిమారాజు

డాబాగార్డెన్స్, మార్చి 13 (న్యూస్‌టుడే): విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడెమీ సోమవారం రాత్రి కళాభారతి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన నీలిమారాజు కూచి పూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం ఆహ్లాదభరితంగా సాగింది. దేశ విదేశాల్లో అనేక ప్రదర్శనలు ఇచ్చిన నీలిమారాజు నృత్య ప్రదర్శనకు ఆహూతులు మంత్రముగ్ధుల య్యారు. జయదేవ గీతాగోవిందంలోని అష్టపది అంశంతో ప్రారంభించిన నృత్య ప్రదర్శనలో డాక్టర్ సి.నారాయణరెడ్డి రాసిన ఆనంద తాండవం నృత్యాంశం రాగ మాలిక రాగంలో చక్కగా ప్రదర్శించి మెప్పు పొందారు.

కొలువైతివా రంగసాయి, పరులన్న మాట జావళి.. వంటి అంశాలు ప్రదర్శ నలో చోటుచేసుకున్నాయి. తులసీ దాసు భజనతో పాటు నారాయణ తీర్థుల వారి తరంగం వంటి అంశాలు అలరించాయి.

పి.వి.సి. శర్మ స్వాగతోపన్యాసంతో ప్రారంభమైన కార్యక్ర మంలో సి.ఎస్.ఎన్.రాజు, ఎస్. గోపాల శాస్త్రిలు అతిథులుగా పాల్గొన్నారు. హరిరామమూర్తి, ఎన్.ఎస్.వి. సత్యభానులు నట్టువాంగంతో, బి.వరహాలు గాత్రంతో, ఎ.సత్యవిశాల్ వయొలిన్‌తో, టి.అచ్యుతరావు వేణువుతో, జి.వెంకటరావు మృదంగంతో సహకరించారు.